విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 23, జూన్ 2024

ఓ యువత మేలుకో..

విశాలాంధ్ర - ఆత్మ కూరు టౌన్ : యువత మత్తు పదార్థాలకు లోనుకాకుండా తల్లి దండ్రులు నిఘా పెట్టా లని డీఎస్పీ శ్రీని వారావు కోరారు. శని వారం ఆత్మకూరు పట్టణంలోని పోలీస్ స్టేషన్ నందు విలేకరుల సమా వేశంలో డిఎస్పి శ్రీనివాసరావు మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు బానిసలు కావడం ద్వారా అనేక సమస్యలు తల్లిదండ్రులు ఎదురు కావాల్సి వస్తుందన్నారు. ఎంతో అల్లారు ముద్దుగా పెంచుకున్న పిల్లలు తప్పుడు దావవడుతుంటే వారిని తల్లిదండ్రులు గమనించి వారిని అదుపులో పెట్టుకోవాలని లేదంటే అనేక అనర్థాలకు దారితీస్తుందన్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిపై కేసులను నమోదు చేసి కఠినమైన చర్యలు తీసుకుంటామన్నారు. అలానే మనదేశంలో యువత ఎక్కువ ఉండడం ద్వారా అన్ని దేశాలు మన దేశం వైపే మొగ్గు చూపుతున్నారన్నారు. యువత తప్పుడు దారి పడితే వారికి వారిని నమ్ము కున్న కుటుంబానికి చాలా నష్టం జరుగుతుందన్నారు.

మెడికల్ స్టోర్ తనిఖీ

విశాలాంధ్ర - చాగల మర్రి : మండల కేంద్రంలోని మెడికల్ స్టోర్‌లను నంద్యాల జిల్లా డ్రగ్ ఇన్స్పెక్టర్ దాదా కలందర్ ఆకస్మికంగా శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా చాగల మర్రిలోని ప్రజా మెడికల్ స్టోర్, ఎస్ హెచ్ మెడికల్ స్టోర్‌లో కొన్ని మందులను తనిఖీ చేయడం జరిగిందన్నారు. తనిఖీ లో భాగంగా ఆ షాపులలోని కొన్ని డ్రగ్స్ ను పరిశీలించి వాటిని ల్యాబ్‌కు పంపడం జరిగిందని ఆయన తెలిపారు. పరిశీలన అనంతరం ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. డ్రగ్ ఇన్స్పెక్టర్ రాక గురించి ముందస్తు సమాచారంతో చాగలమర్రిలోని పలు మెడికల్ స్టోర్ లను మూసి వేయడం కొసమెరుపు.

స్పీకర్‌కు శుభాకాంక్షలు తెలిపిన మంత్రి

విశాలాంధ్ర - బనగాన పల్లె: 16వ అసెంబ్లీ స్పీకర్‌గా అయ్యన్న పాత్రుడు ఎన్నికైనందుకు రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి శుభా కాంక్షలు తెలిపారు. రాష్ట్ర రాజధాని అమరావతిలో జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ 2019న టిడిపి అధికారం కోల్పోయినప్పుడు గత వైసిపి ప్రభుత్వం వచ్చాక అయ్యన్నపాత్రుడుని ఎంతో ఇబ్బంది గురి చేసినప్పటికీ కార్యకర్తలకు అండగా నిలబడ్డారని కొనియాడారు. ఎమ్మెల్యేగా మంత్రిగా పనిచేశారని గతంలో ఆర్ అండ్ బి శాఖ మంత్రిగా పనిచేసిన అనుభవం తమరికి ఉందని అవసరం అయినప్పుడు తప్పక సలహాలు సూచనలు తీసుకుంటానని తెలిపారు. టీడీపీలో పలుమార్లు ఎమ్మెల్యేగా మంత్రిగా కొనసాగుతూ అసెంబ్లీ సభాపతిగా ఎన్నిక కావడం సంతోషం అన్నారు. తనను గత ప్రభుత్వం అక్రమ కేసు పెట్టి 32 రోజులు జైల్లో ఉంచినట్టు గుర్తు చేసు కున్నారు. తనను గెలిపించి బనగానపల్లె నియోజకవర్గం ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.

వ్యవసాయ సహాయకులు అందుబాటులో ఉండాలి

విశాలాంధ్ర - బనగానపల్లె : ఖరీఫ్ ప్రారంభం అవుతున్న దృశ్య మండల వ్యవసాయ సహాయ కులు అన్ని గ్రామాల్లో రైతులకు నిరంతరం అందుబాటులో ఉండి జాగ్రత్తగా తమ విధులు నిర్వహించాలని మండల వ్యవసాయ అధికారి సుబ్బారెడ్డి హెచ్చరించారు. స్థానిక వ్యవసాయ కార్యాలయంలో ఏవో సుబ్బారెడ్డి మాట్లాడుతూ మండల స్థాయిలోని అన్ని గ్రామాల వ్యవసాయ సహాయకులకు, ఎంపీవో ఖరీఫ్ సంబంధించిన విత్తన పంపిణీ ఎరువులు పంపిణీ కార్యక్రమం మరియు విత్తనం నాణ్యత విషయంలో రైతులు పాటించవలసిన మెలుకువలు, ఎరువుల యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించాల్సిన అంశాల మీద శిక్షణ కార్యక్రమం ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి ఓబులేసు, వ్యవసాయ సహాయకులు జయంతి, సౌందర్య, రామకృష్ణ, మధుసూదన్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

పండ్ల తోటల వలన ఎంతో లాభదాయకం

విశాలాంధ్ర - నందికొట్కూరు: పండ్ల తోటల వలన రైతులకు ఎంతో లాభదాయకంగా ఉంటుందని జిల్లా అంబుడ్స్ పర్సన్ సురేంద్ర కుమార్ అన్నారు. శనివారం మండల పరిధిలోని శాతన కోట గ్రామంలో ఉపాధి హామీ పథకం ద్వారా రైతు అల్వాల సుహాసిని 80 కొబ్బరి మొక్కలు నాటడం జరిగింది. వాటిని స్థానిక ఉపాధి హామీ సిబ్బంది ఏపీఓ అలివేలుతో కలిసి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు తక్కువ పెట్టుబడితో పండ్ల తోటల వలన రైతులకు ఎక్కువ లాభాలు వస్తాయని ఎక్కువ శాతం రైతులు పండ్ల తోటలపై మక్కువ చూపి లాభాలు పొందాలని తెలియజేశారు. అనంతరం కొబ్బరి తోటల వలన కలిగే లాభాల గురించి రైతులకు తెలియజేయడం జరిగింది. అదే పొలం లో ఫాంపాండ్ చేయడం జరిగింది. ఈ పనులను చూసి సంతృప్తి తెలియజేశారు. ఈయనతోపాటు ఉపాధిహామీ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా ఉంటాం..

విశాలాంధ్ర- ఉయ్యాల వాడ: వైసీపీ కార్య కర్తలకు తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని మాజీ ఎంపీ పోచా బ్రహ్మానంద రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డిలు అన్నారు. శనివారం సాయంత్రం మండలంలోని ఎస్. కొత్తపల్లి గ్రామంలో ఇటీవల తెలుగుదేశం కార్యకర్తల దాడిలో గాయపడిన వైఎస్ఆర్సిపి కార్యకర్తలు వన్నూర్ సా, హుస్సేన్సాలను పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాధిత కుటుంబాలకు పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని, ఎవరికి భయపడాల్సిన అవసరం లేదన్నారు. శాంతియుతమైన గ్రామాల్లో అలజడులు సృష్టించడం బాధాకరమన్నారు. గ్రామాలలో టీడీపీ నాయకులు అభివృద్ధిపై దృష్టి సారిస్తే ప్రజలు హర్షిస్తారని హితవు పలికారు. కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ అరికట్ల శివరామకృష్ణారెడ్డి, మాజీ ఉపసర్పంచ్ కూలూరు రామకృష్ణారెడ్డి, మండల అధ్యక్షుడు బుడ్డా చంద్రమోహన్ రెడ్డి, పార్టీ నాయకులు మిట్టా నారాయణరెడ్డి, పోచా రాధాకృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ వర్కర్లకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలి

విశాలాంధ్ర-డోన్ : అంగన్వాడీ వర్కర్స్‌కు కనీస వేతనం రూ.26 వేలు ఇచ్చి, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి ఆదుకోవాలని ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జె.లలితమ్మ, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.సుంకయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్.లక్ష్మీ నారాయణ లు అన్నారు. శనివారము ఏఐటీ యూసీ అనుబంధ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ డోన్ ప్రాజెక్ట్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఎస్తేరమ్మ అధ్యక్ష వహించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి లలితమ్మ, సుంకయ్య, లక్ష్మీనారాయణ మాట్లాడుతూ గత వైఎస్ఆర్ ప్రభుత్వం అంగన్వాడి వర్కర్స్ ను అనేక ఇబ్బందులకు గురి చేసిందని, కనీస వేతనం కావాలని, ప్రభుత్వ ఉద్యోగుల గుర్తించాలని,రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని విధుల్లో మరణించిన వర్కర్స్ కు నష్టపరిహారం చెల్లించాలని సంక్షేమ పథకాల అమలు చేయాలని అనేక న్యాయమైన డిమాండ్స్‌తో గత ఐదేళ్ల కిందట నుండి అనేక పోరాటాలు నిర్వహించామన్నారు. చివరికి 2023 సంవత్సరం డిసెంబర్ నెలలో నుండి2024 జనవరి ఆఖరి వరకు 42 రోజులపాటు రాష్ట్రవ్యాప్త సమ్మె నిర్వహించిన సమస్యలు పరిష్కరించక పోగా ఎస్మా ప్రయోగించి ఎక్కడికక్కడ అరెస్టులు చేసి మహిళల పైన కేసులు పెట్టి అనేక హింసాత్మక ఘటనలకు కారణమయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ సందర్భంలో ఇటీవలనే అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం అధినేత రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేను అధికారంలోకి వస్తే అంగన్వాడి వర్కర్స్ కు కనీస వేతనంతో పాటు, ఉద్యోగులుగా గుర్తిస్తామని, సమస్యలన్ని పరిష్కారం చేస్తామని ఇదే నంద్యాల జిల్లా ఆళ్లగడ్డలో జరిగిన ఎన్నికల బహిరంగ సభలో ప్రజల సమక్షంలో అంగన్వాడి వర్కర్స్‌కు హామీ ఇచ్చారన్నారు.పని భద్రత, పని ఒత్తిడి తగ్గించి, యాపులన్నీ తొలగించి ఒకే యాప్ ద్వారా డ్యూటీలో పొందవరచాలని సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా నాయకురాలు జులేక, ఏఐటీ యూసీ అధ్యక్ష కార్యదర్శులు పుల్లయ్య, అబ్బాసు, అంగన్వాడి యూనియన్ కార్యదర్శులు చాందిని, డోన్ అంగన్వాడి యూనియన్ నాయకురాలు స్వర్ణ, నిర్మల, రమణమ్మ, మల్లిక, జయలక్ష్మి, సుగుణమ్మ, నీరజ, మస్తాన్ బి, లతా, అధిక సంఖ్యలో అంగన్వాడి వర్కర్స్ పాల్గొన్నారు.

సంక్షేమ హాస్టళ్లలో మెరుగైన వసతులు కల్పించండి

విశాలాంధ్ర-నంద్యాల: జిల్లాలోని అన్ని సంక్షేమ, గురుకుల పాఠశాలలో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి చర్యలు తీసుకోవడంతో పాటు విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్ డా.కె.శ్రీనివాసులు సంబంధిత హాస్టళ్ల ప్రిన్సిపాళ్లను ఆదేశించారు. శనివారం ఆయన చాంబర్లో నంద్యాల జిల్లాలోని అన్ని సంక్షేమ హాస్టళ్ళు, గురుకుల పాఠశాలల్లో ప్రవే శాలు, కల్పిస్తున్న సౌకర్యాలపై సమీక్ష నిర్వ హించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని సంక్షేమ హాస్టళ్ళు, గురుకుల పాఠశాలల్లో ఖాళీగా ఉన్న సీట్లకు ప్రవేశాలు కల్పించి విద్యార్థులకు మెరుగైన వసతి సౌకర్యాలు ఏర్పాటు చేయాలని సంబంధిత హాస్టళ్ల ప్రిన్సిపాల్‌లను ఆదేశించారు. జిల్లాలో ఉన్న ఏడు అంబేద్కర్ గురుకుల పాఠశాలలు, ఆరు జ్యోతిరావు పూలే పాఠశాలల్లో సీట్లన్నీ భర్తీ అయి మిగిలి ఉన్న విద్యార్థులను ఎస్టీ హాస్టళ్లలో ప్రవేశానికి సంబంధిత వివరాలను గిరిజన సంక్షేమ అధికారికి సోమవారం లోగా అందజేయాలని కలెక్టర్ ఆదేశిం చారు. ఎస్టీ హాస్టళ్లలో 75 శాతం సీట్లు భర్తీ అయ్యా యని డిటిడబ్ల్యూఓ కలెక్టర్ కు నివేదించగా గురుకుల, సంక్షేమ హాస్టళ్లలో సీట్లు దొరకని విద్యార్థులకు జిల్లాలో ఉన్న 13 ఎస్టీ హాస్టళ్లలో ప్రవేశం కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే 38 సాంఘిక సంక్షేమ హాస్టళ్లు, 34 బీసీ వెల్ఫేర్ హాస్టళ్లలో సీట్లు భర్తీ అయిన విద్యార్థులు ప్రవేశాలు, కల్పిస్తున్న వసతి సౌకర్యా లపై సంబంధిత అధికారుల నుండి ఆరా తీస్తూ వివరాలు అడిగి తెలుసుకున్నారు. సీట్ల భర్తీ, హాస్టళ్లోని మౌలిక సదుపాయాలపై ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో సంబంధిత అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి నార్మ్స్ ప్రకారం సీట్ల భర్తీ, వసతి సౌకర్యాలు కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. 46 కేజీబివి రెసిడెన్షియల్ స్కూళ్లలో ఇంటర్మీడియట్ సీట్లు మినహా అన్నీ భర్తీ అయినట్లు విద్యాశాఖ జిసిడిఓ కలెక్టర్ కు నివేదించారు. జిల్లా గిరిజన సంక్షేమ అధికారి శివప్రసాద్, సాంఘిక సంక్షేమ అధికారి చింతామణి, బీసీ వెల్ఫేర్ అధికారి లక్ష్మీదేవి, గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

చాబోలు గ్రామంలో 30కి చేరిన బాధితులు

విశాలాంధ్ర - జూపాడు బంగ్లా: మండలంలోని చాబొలు గ్రామంలో గత మూడు రోజుల నుండి వాంతులు విరచనలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. శనివారం 30 మంది అస్వస్థకు గురయ్యారు. కొందరు నందికొట్కూరు, కర్నూలు ప్రభుత్వ వైద్యశాలల్లో చికిత్స పొందుతున్నారు. మిగిలినవారు గ్రామాలలోని ఏర్పడిన వైద్య శిబిరంలో చికిత్స పొందుతున్నారు. అస్వస్థకు గురైన బాధితులకు పారు మంచాల డాక్టర్ యశశ్విని, డాక్టర్ గంగాధర్, సూపర్వైజర్లు రాముడు, విజయ లక్ష్మి బాధితులకు చికిత్స అందిస్తున్నారు. గ్రామాన్ని సందర్శించిన అధికారులు. గ్రామంలో గత మూడు రోజుల నుంచి వాంతులు ప్రజలకు ఇబ్బందులకు గురి కారణంగా అధికారులు గ్రామాల సందర్శించి అస్వస్థకు గురైన వారిని పరామర్శించారు. తహసీల్దార్ బాబు రాజేంద్రప్రసాద్ ,ఎంపీడీవో నూర్జహాన్, యుఆర్‌డి చక్రవర్తి, గ్రామస్తులు జాగ్రత్తగా ఉండాలని వారికి తెలియజేశారు. రాష్ట్రీయ బాలా శిశు సంరక్షణ జిల్లా కోఆర్డినేటర్ కాంతారావు నాయక్ గ్రామంలో పర్యటించి వారి ఆరోగ్య పరిస్థితిలను తెలుసుకున్నారు. ప్రతి ఒక్కరూ కాచిన నీళ్ల మాత్రమే తాగాలని, టెంకాయ నీళ్లు, మజ్జిగ, చారు, అన్నం తినాలన్నారు. ఆశా వర్కర్లు గ్రామంలో ఇంటింటికి ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందజేశారు. ఆశ వర్కర్లు ఇప్పటికి ఎప్పుడు గ్రామస్తుల ఆరోగ్య స్థితిగతులు తెలుసుకోవాలని ఆదేశించారు.

వ్యక్తి మృతి : మండలంలో ని చాబోలు గ్రామం లో వాంతులు విరేచనాల వల్ల నాగన్న శనివారం మృతి చెందాడు. గత మూడు రోజుల నుండి గ్రామంలో వాంతులు విరోచనాలతో ప్రజల అనేక ఇబ్బందులకు గురవుతున్నా అధికారుల నిమ్మకు నిరత్తినట్లు వేరుస్తున్నారని సీపీఐ నాయకులు తెలిపారు. అతిసారా రావడానికి గల బాధ్యులైన అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకొని వారి మృతుని కుటుంబానికి న్యాయం చేయాలని జూపాడు బంగ్లా తహసీల్దార్ కార్యాలయం ముందు మృతదేహం తో రమేష్ బాబు ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు స్వాములు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాగన్న మృతికి కారకులైన అధికారులపై చర్యలు తీసుకొని వారి సస్పెండ్ చేయాలని అదేవిధంగా మూర్తి కుటుంబానికి 50 లక్షలు ఎక్స్గ్రేషియా, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఐదు ఎకరాల పొలం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ధర్నా నిర్వహిస్తున్న ప్రదేశానికి ఆర్డిఓ దాసు తాసిల్దార్ బాబు రాజేంద్రప్రసాద్ ధర్నా నిర్వహి స్థలానికి చేరుకొని నీ కుటుంబానికి తగిన న్యాయం చేస్తామని వారికి హామీ ఇవ్వడం జరిగింది.

మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం పేరు పెట్టడం అభినందనీయం

విశాలాంధ్ర - నంద్యాల : విదేశీ విద్యా దీవెనకు భారతరత్న, మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం పేరు పెట్టడం అభినందనీయమని, ఇందుకు కృషి చేసిన న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్‌కు ఆల్మేవ నంద్యాల జిల్లా గౌరవాధ్యక్షులు ఎస్ఎండీ అబులైస్, అబ్దుల్ సమద్, అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సయ్యద్ ఇమ్రాన్ పాష, ఎస్ఎండి సలీంలు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ, మైనార్టీ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ తమ టిడిపి పార్టీ మైనారిటీలకు తమ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం, నిన్న భారతరత్న, భారత ఏరోస్పేస్ ఇంజనీర్, 11వ భారత రాష్ట్రపతి, మిస్సైల్ మాన్ ఆఫ్ ఇండియా, ఏపీజే అబ్దుల్ కలాం పేర విదేశీ విద్యా దీవెనను ప్రకటించినందుకు హర్షం ప్రకటించారు. స్థానిక క్రాంతి రేఖ గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, ఈ అవకాశాన్ని మైనారిటీలలో బీద విద్యార్థులు అంది పుచ్చుకొని తమ పిల్లలను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దుకోవాలని కోరారు. కేవలం విద్య మాత్రమే ఏ సమాజాన్ని అయినా సమూలంగా మార్చి వేయగలదని అభిప్రాయ పడ్డారు. రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో ఆల్ మేవా ఉపాధ్యక్షులు అమీరుద్దీన్, ఫారెస్టర్ జాకీర్ హుస్సేన్, టీచర్ జాకీర్, షోయబుజ్జమన్, మునీర్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

ఇరిగెల సమక్షంలో జనసేనలో చేరిక

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో తాలూకా జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఇరిగెల సూర్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో చాగలమర్రి మండలం బ్రాహ్మణ పల్లె గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి పార్టీకి చెందిన సర్పంచ్ నేట్ల మహేశ్వరి వీరి భర్త నెట్ల హరినాద్ రెడ్డి, ఐదవ వార్డ్ మెంబర్ ఓబులేసు, మాజీ ఉప సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, నెట్ల రాజశేఖర్ రెడ్డి, జగన్మోహన్ రెడ్డి, శివరామిరెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, రాజు, అయ్యల చెన్నయ్య తోపాటు దాదాపు 25 కుటుంబాలు స్వచ్ఛందంగా జనసేన పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఇరిగెల సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ తాలూకాలో ఎన్డీఏ కూటమి మరియు జనసేన పార్టీని బలోపేతం చేయడానికి ఈ చేరికలు అన్నారు. కొత్తవారు చేరడం వలన కష్టపడిన కార్యకర్తలకు, నాయకులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వారి గౌరవానికి భంగం కలవకుండా నడుచుకుంటామన్నారు. కష్టపడిన వారిని ఎప్పటికీ గుర్తుంచుకొని వారి కష్ట సుఖాలలో తోడుగా ఉండి అండగా నిలుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాలూకా జనసేన పార్టీ ఎస్సీ సెల్ నాయకులు దాలు రత్నమయ్య మరియు దస్తగిరి, మద్దూరు ఓబులేసు, రాంపల్లి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మాండ్ర దంపతులకు ఘన స్వాగతం

విశాలాంధ్ర - నందికొట్కూరు: నియోజకవర్గం పరిధిలోని మిడుతూరు మండలం 49 బన్నూరు గ్రామంలో శనివారం గ్రామ టీడీపీ నాయకులు సోఫీ సాహెబ్ కుమారుడు నబి రసూల్ ఒలిమా కార్యక్రమానికి టీడీపీ నంద్యాల పార్లమెంటు ఇంచార్జ్ మాండ్ర శివానందరెడ్డి ఆయన సతీమణి మాండ్ర ఉమాదేవి, మాండ్ర లింగారెడ్డి, మాండ్ర సురేంద్రనాథ్ రెడ్డి, మాండ్ర అనంత రెడ్డి హాజరై నూతన దంపతులను ఆశీర్వదించడం జరిగింది. ముందుగా మాండ్ర దంపతులకు గ్రామ టిడిపి నాయకులు శనివారపు రమణారెడ్డి, సోఫీ సాహెబ్ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలు పూలు చల్లుతూ బాణసంచాతో ఘనంగా స్వాగతం పలికారు. నందికొట్కూరు నియోజకవర్గం టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆటోనగర్‌లో సీఎం చంద్రబాబు పేరిట బోర్డు ఏర్పాటు

విశాలాంధ్ర - నంద్యాల : పట్టణంలోని ఆటోనగర్‌లో సీఎం చంద్రబాబు పేరిట బోర్డు ఏర్పాటు చేసినట్లు ఆటో నగర్ యూనియన్ అధ్యక్షులు జాకీర్ తెలిపారు. ముఖ్య అతిథిగా టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండీ ఫిరోజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాకీర్ మాట్లాడుతూ ఆటోనగర్ పేరును తిరిగి నారా చంద్రబాబు నాయుడు ఆటోనగర్, నంద్యాలగా ఎన్ఎండి ఫిరోజ్ చేతుల మీదుగా మార్చడం జరిగిందన్నారు. 20 ఏళ్ళ క్రితం టీడీపీ ప్రభుత్వ హయాంలో ఎన్ఎండీ ఫరూక్ నాయకత్వంలో ఆటోనగర్ స్థలాన్ని కేటాయించి నారా చంద్రబాబు నాయుడు ఆటోనగర్ సొసైటీ పేరుతో ఏర్పాటు చేసి అభివృద్ధి చేయడం జరిగిందనీ, నారా చంద్రబాబు నాయుడు ఆటో నగర్ అని ప్రతి మెకానిక్ షెడ్ పట్టాలో ఉంటుందని, కానీ వైసీపీ ప్రభుత్వం ఆ పేరు ఉండకూడదని, గత ఐదేళ్లుగా తమ పార్టీ పేర్లను ఏర్పాటు చేసుకొని ఆ ప్రాంతాన్ని కక్షతో ఎటువంటి అభివృద్ధి చెయ్యలేదని ఆరోపించారు. కనీస సౌకర్యాలైన మంచి నీటి సదుపాయం, రోడ్లు, డ్రైన్లు, వీధి దీపాలు, సెక్యూరిటీ, కంప చెట్ల తొలగింపు ఇవేమి చెయ్యకుండా పేర్లను అక్రమంగా మారుస్తూ నీచ రాజకీయాలు చేశారన్నారు. వర్షం కురిస్తే మోకాళ్ళ లోతు మురికి నీరు ప్రవహిస్తుందని, విష సర్పాలు పట్టపగలు తిరుగుతున్నా పట్టించు కోలేదన్నారు. ఆటోనగర్ కమిటి నాయకులు, సభ్యులు సంతోషంగా ఫిరోజ్ చేతుల మీదుగా ఆటోనగర్ పాత పేరైన నారా చంద్రబాబు నాయుడు పేరుతో బోర్డుని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఫిరోజ్ మాట్లాడుతూ ఆటోనగర్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని, రాబోయే రోజుల్లో ఒక పథకం ప్రకారం ముఖ్యమంత్రి చంద్రబాబుతో చర్చించి ఆటోనగర్ అభివృద్ధికి తోడ్పడుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆటోనగర్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు సయ్యద్ బాష, నాయకులు పాల్గొన్నారు.

తాగునీటి విషయంలో అధికారులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలి

విశాలాంధ్ర - పాముల పాడు : మండలంలోని అన్ని గ్రామాల్లో త్రాగునీటి విషయంలో అధికారులు ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని ఎమ్మార్పీఎస్ జిల్లా కోకన్వీనర్ లింగాల స్వాములు మాదిగ, మాల మహానాడు జిల్లా నాయకులు అబ్రహం అధికారు లను డిమాండ్ చేశారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ఏవో కరుణసాగర్ గారికి వినతిపత్రం ఇస్తూ ఈ సందర్భంగా స్వాములు మాదిగ, అబ్రహం మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలలో త్రాగునీటి ట్యాంకులను శుభ్రం చేసి మంచి నీటిని విడుదల చేసే విధంగా అధికారులు చూడాలన్నారు,అదే మాదిరిగా వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు మలేరియా డెంగ్యూ అతిసారా విష జ్వరాలు రాకుండా గ్రామాలలో బ్లీచింగ్ పౌడర్‌ను పిచికారి చేయాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పనిచేసే డాక్టర్ల ద్వారా గ్రామాలలో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి ప్రజలను రోగాల బారిన పడకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆగష్టు, మద్దూరు స్వాములు, రాజన్న పాల్గొన్నారు.

ఎరువులు, విత్తనాలను అందుబాటులో ఉంచుకోవాలి

విశాలాంధ్ర - ఆళ్ల గడ్డ : ఎరువులు మరియు విత్తనాలను రైతులకు అందించేందుకు అందుబాటులో ఉంచుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి మురళీ కృష్ణ ఆదేశించారు. పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ భవనంలో ఖరీఫ్ సాగు సన్నద్ధతపై ఆళ్లగడ్డ మరియు చాగలమరి మండలాల రైతు భరోసా ఇన్చార్జులు వీఏఏలు, విహెచ్ఎలు, ఎంపీఈవోలు, ఏఈఓ లతో సమావేశం నిర్వహించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో పంటలను ఎంత విస్తీర్ణంలో సాగు చేస్తున్నారో తెలుసుకుని దానికి అనుగుణంగా రైతు భరోసా కేంద్రంలో రసాయనిక ఎరువులు నిలువ ఉంచుకోవాలని సిబ్బందికి సూచించారు. రైతులకు ప్రతి ఒక్కరు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని, క్షేత్రప్రదర్శన చేయాలని సూచించారు. ఇన్చార్జి ఎడిఏ నాగేంద్రప్రసాద్, వ్యవసాయ అధికారి కిషోర్ కుమార్ రెడ్డితో పాటు వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

బనగానపల్లెలో తేలికపాటి వర్షం

విశాలాంధ్ర - బనగాన పల్లె: బనగానపల్లె పట్టణంలో శనివారం సాయంత్రం తేలక పాటి వర్షం కురి సింది. దీంతో గ్రామాల నుంచి వివిధ పనుల నిమిత్తం పట్టణానికి వచ్చిన ప్రజలు, ప్రయా ణికులు ఇబ్బంది పడ్డారు. మండల వ్యాప్తంగా జూన్ 1వ తేదీ నుంచి పలుమార్లు వర్షం కురవడంతో రైతులు వ్యవసాయ పనుల్లో నిమిత్తం అయ్యారు.

టీడీపీ నేతలను కలసిన గ్రామ నాయకులు

విశాలాంధ్ర-కొలిమిగుండ్ల : మండలంలోని కమ్మవారిపల్లి గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు రామదాసు మాజీ సర్పంచ్ వెంకటేశ్వర రావు ఆధ్వర్యంలో కార్యకర్తలు టిడిపి మండల అధ్యక్షుడు మూలే రామేశ్వర రెడ్డి, టీడీపీ సీనియర్ నేత ఐవి పక్కీరా రెడ్డిలను కలిసి శనివారం అభినందించారు. సార్వత్రిక ఎన్నికల్లో మండలం నుండి టీడీపీకి మెజార్టీ రావడానికి కృషి చేసిన మూలే రామేశ్వర రెడ్డి నివాసానికి వెళ్లి పూలదండలువేసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన అనంతరం సీనియర్ నేత ఐవీ పకీర రెడ్డి నివాసం ఉంటున్న అవుకు మండలం రామాపురంకి వెళ్లి వారు సన్మానించారు. ఇరువురు నేతలు కష్టపడి రాష్ట్ర మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి అఖండ విజయంలో పాలుపంచుకున్నారని కొనియాడారు. ప్రజలందరికీ టీడీపీ పాలనలో న్యాయం జరుగుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

మలేరియాతో అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర-చాగలమర్రి : సీజనల్ వ్యాధులు మలేరియా, డెంగీ, మెదడు వాపుతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెల్త్ సూపర్వైజర్ రామలింగారెడ్డి తెలిపారు. మండలంలోని బ్రాహ్మణపల్లె గ్రామంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. శనివారం మలేరియా వ్యతిరేక మాసోత్సవాలో భాగంగా ర్యాలీ నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి మలేరియా నివారణపై అవగాహన కల్పించారు. దోమలు కుట్టకుండా జాగ్రత్తగా ఉండాలని, ఇళ్ల ముందు మురుగు నిల్వ లేకుండా చూసుకోవాలన్నారు ఆయన తెలిపారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

డయేరియా వ్యాధి ప్రబలకుండా పకడ్బందీ చర్యలు చేపట్టండి

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : డయేరియా వ్యాధి ప్రబలకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని, అందులో ముఖ్యంగా త్రాగే నీరు వేడి చేసుకొని చల్లారిన తరువాత త్రాగేలా ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ డా.జి.సృజన వైద్యాధికారులు, సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు.శనివారం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో డయేరియా నివారణలో భాగంగా వైద్యాధికారులు, సంబంధిత శాఖ అధికారులతో జిల్లా స్థాయి స్టీరింగ్ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటి వరకు డయేరియాకు సంబంధించిన ఎటువంటి కేసులు నమోదు కానప్పటికీ మే మొదటి వారం నుంచి వర్షాలు పడుతున్నందున, వర్షాల వల్ల డయేరియా, డెంగ్యూ, మలేరియా తదితర వ్యాధులు వచ్చే అవకాశం ఉందన్నారు. అందుకుగాను డయేరియాతో పాటు డెంగ్యూ, మలేరియా సోకిన వ్యక్తులకు అవసరమైన వైద్య సహాయం అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. డయేరియా వ్యాప్తి చెందినప్పుడు మాత్రమే వైద్య సిబ్బంది వైద్య సహాయం చేసే అవకాశం ఉంటుందని, అలా కాకుండా డయేరియాను ప్రబలకుండా ఉండేదుకు ముందుగా మున్సిపల్, డిపిఓ, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు కలిసికట్టుగా కృషి చేస్తూ ముఖ్యంగా ఆర్డబ్ల్యూఎస్ వారు వాటర్ సోర్సెస్ పై దృష్టి సారించడంతో పాటు ఎప్పటికప్పుడు నీటి నమూనాలను పరీక్షలకు పంపుతూ ఉండాలన్నారు. డయేరియాపై పూర్తి స్థాయి అవగాహన ప్రజలకు కల్పించాలన్నారు. విద్యార్థులకు, చిన్నారులు, అంగన్వాడీ కేంద్రానికి వచ్చే తల్లులకు అవగాహన కల్పించాలన్నారు.

నిత్యవసర సరుకుల ధరలు తగ్గించాలి : సీపీఐ

విశాలాంధ్ర - కోడుమూరు: మార్కెట్లో నిత్యవసర వస్తువులన్ని ధరలు విపరీతంగా పెరిగిపోయాయని, పేద,మధ్యతరగతి కుటుంబాలను ఆర్థికంగా ఆదుకునేందుకు పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలు వెంటనే తగ్గించాలని సీపీఐ జిల్లా కార్యవర్గసభ్యులు,కోడుమూరు ఇన్చార్జి నాయకులు బి.కృష్ణ, మండల కార్యదర్శి బి.రాజులు డిమాండ్ చేశారు. పెరిగిన నిత్యవసర సరుకులు ధరలను తగ్గించాలని కోరుతూ సీపీఐ ఆధ్వర్యంలో పట్టణంలోని స్థానిక పాతబస్టాండ్ సర్కిల్ వద్ద రాస్తారోకో కార్యక్రమం చేపట్టారు. సీపీఐ పట్టణ సహాయ కార్యదర్శి మధు అధ్యక్షత వహించిన కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గసభ్యులు,కోడుమూరు ఇన్చార్జి నాయకులు బి కృష్ణ,మండల కార్యదర్శి బి రాజులు హాజరై మాట్లాడుతూ మార్కెట్లో ధరలు విపరీతంగా పెరిగిపోయాయని, సామాన్యులు బ్రతకలేని దుస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు.బియ్యం, కందిపప్పు,వంటనూనె, ఎల్లిపాయలతో పాటు అన్ని రకాల నిత్యవసర సరుకులు విపరీతంగా ధరలు పెరిగిపోయాయని చెప్పారు. ధరల పెరుగుదల వల్ల సామాన్య ప్రజలు కొనలేని పరిస్థితి నెలకొందన్నారు.చివరికి కూరగాయల ధరలు కూడా ఆకాశాన్ని అంటాయని, మార్కెట్ కు వెయ్యి రూపాయలు తీసుకెళ్లిన తినడానికి సరిపడా కూరగాయలు రావడం లేదన్నారు. టమోటా,ఉల్లిగడ్డ తదితర అన్నిరకాల కూరగాయలు పెరిగి పోయాయన్నారు. కొత్తగా ఏర్పడిన కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే ధరలను నియంత్రించి సామాన్య ప్రజానీకానికి అనుకూలంగా చర్యలు తీసుకోవాలని కోరారు.అలాగే కరెంటు చార్జీలను నియంత్రించాలని కోరారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు తిమ్మప్ప, నాగరాజు, హమాలి కార్మికుల ఆటో కార్మికులు శివుడు, పెద్ద రాముడు, శాలన్న, శివశంకర్, దామోదర్, రైతులు, కార్మికులు పాల్గొన్నారు.

ఘనంగా ఏరువాక పూర్ణిమ వేడుకలు

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు : ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో నందవరంలో ఏరువాక పూర్ణిమ వ్యవసాయ పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి పంపన్న గౌడ్ మాట్లాడుతూ మన భారతదేశంలో దాదాపు 60 శాతం రైతులు వ్యవసాయాన్ని నమ్ముకుని కులాలకు మతాలకు అతీతంగా సాగు చేసుకుని జీవనం సాగిస్తున్నారన్నారు. ఈ మధ్యకాలంలో సకాలంలో వర్షాలు రాక అనావృష్టి వల్ల వ్యవసాయం సంక్షోభంలో పడి రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు. అప్పులు చేసుకొని వ్యవసాయం భారంగా మారి వలస కూలీలుగా మారిపోవడం జరిగిందని, వారిని ఆదుకోవలసిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేశాయని వారు తెలిపారు. రైతులకు కావలసిన సకాలంలో 90శాతం సబ్సిడీతో విత్తనాలు, ఎరువులు, పెట్టుబడి సాయం, రుణమాఫీ, గిట్టుబాటు ధరలు, ఈ అంశాల మీద దృష్టి పెట్టి రైతులను ఆదుకునే దిశగా అడుగులు వేయాలన్నారు. సీపీఐ మండల కార్యదర్శి గిడ్డయ్య రైతు సంఘం తాలూకా కార్యదర్శి శాంతప్ప రైతులు రామన్న గౌడ్, నాగేష్, మల్లేష్, రామ లింగడు, ముని తదితరులు పాల్గొన్నారు.

ఆదోనిలో : పట్టణంలోని కలూబావి ఏరియాలో రైతు సంఘం జిల్లా నాయకులు లక్ష్మిరెడ్డి, సీపీఐ మండల కార్యదర్శి కల్లు బావిరాజు, రైతు సంఘం నియోజకవర్గ కార్యదర్శి ఎల్లప్ప ఆధ్వర్యంలో ఏరువాక పౌర్ణమి ఘనంగా నిర్వహించారు. రైతు నేస్తం ఎద్దులకు రంగులు చిత్రీకరించి ఏరువాక కార్య క్రమంలో పరుగు పందెం నిర్వహించారు. కార్యక్రమాన్ని వీక్షించేందుకు గ్రామంలో ఉన్న ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కల్లుబావి సీపీఐ శాఖ కార్యదర్శి నరసింహులు రైతు భీమన్న గ్రామ రైతులు పెద్దలు యువకులు పాల్గొనడం జరిగింది. అదే విధంగా ఏరువా పౌర్ణమి సందర్భంగా ఎల్బీ స్ట్రీట్ వీధిలో వృషభల పోటీ జరిగింది. ఆ పోటీలో విజేతగా నిలిచిన యజమాని నారాయణ వృషభల జంటను ఊరేగింపు నిర్వహించారు. బీజేపీ అసెంబ్లీ కో- కన్వీనర్ నాగరాజు గౌడ్, వైసిపి వార్డు ఇన్చార్జి భాస్కర్, కుబేర, రమేష్, సుబ్రహ్మణ్యం, పరమేశ్, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

24న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ప్రారంభం

విశాలాంధ్ర - కర్నూలు : ఈనెల 24 వ తేదీ సోమవారం కర్నూలు కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండల కేంద్రాల్లో, మునిసిపల్ కార్యాలయాల్లో, డివిజన్ స్థాయిలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం)కార్యక్రమం జరుగుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించు కోవాలని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

సస్యరక్షణ పద్ధతులు, మెలకువలపై అవగాహన

విశాలాంధ్ర- సి.బెళగల్: పత్తి పంటలో చేపట్టవలసిన సస్యరక్షణ పద్ధతులను మరియు మెలకువలను ఎలా పాటించాలి అనే విషయాలపై రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. శనివారం మండల కేంద్రంలోని మండల వ్యవసాయ అధికారి కార్యాలయము నందు వ్యవసాయ అధికారి జి మల్లేష్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిపిఎం శ్రీలత, కర్నూలు ఏడిఏ సాలు రెడ్డి మరియు ఆర్ఏఆర్ శాస్త్రవేత్తలు డాక్టర్ బి కళ్యాణి (సస్య విజ్ఞానం) కే మోహన్ విష్ణువర్ధన్ (బ్రీడింగ్) డాక్టర్ శివరామకృష్ణ కీటక శాస్త్రవేత్తలు తదితరులు ఈ కార్యక్రమానికి హాజరై రైతులకు ప్రతి పంటపై పంటలో సస్యరక్షణ పద్ధతులను మరియు మెలుకువలను ఎలా చేపట్టాన్న విషయాలపై రైతులకు అధికారులు క్షుణ్ణంగా వివరించారు. పత్తి పంటఅధిక సాంద్రత పద్ధతులు పత్తి పంటను సాగుచేయు విధానంపై ఆత్మ కార్యక్రమం ద్వారా చేపట్టడం జరిగింది. రైతులు పత్తి పంటను ఎలా విత్తుకోవాలి అనే విషయాలను రైతులకు తెలియజేస్తూ 19౦15 దూరంలో విత్తుకోవడం వలన అధిక ప్రయోజనాలు, అధిక లాభాలు పొందవచ్చునని రైతులకు తెలిపారు. అనంతరం చింతమాను పల్లె గ్రామానికి చెందిన రైతు రంగన్నకు ప్రత్తి విత్తనాలు ఇవ్వడం జరిగింది. వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తలు రైతులతో కలిసి రైతుల పొలంలో వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ ద్వారా అధిక సాంద్రత పద్ధతులు పత్తి సాగుపై ప్రదర్శనా క్షేత్రాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారులతో పాటు వీఏఏలు, ఏఈవోలు, ఎంపీఈవోలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఏరువాక పౌర్ణమిని ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలి

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు : ఏరువాక పౌర్ణమి మహా ఉత్సవాన్ని ఎమ్మిగనూరు మండలం లోని కె.తిమ్మా పురం గ్రామం పొలాల్లో ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శనివారం ఈ ఉత్సవ కార్య క్రమానికి సీపీఐ మండల కార్యదర్శి బిటి చిన్నన్న అధ్యక్షత వహించారు. ఈ ఉత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రైతు సంఘం జిల్లా కార్యదర్శి పంపన్న గౌడ్, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి మునెప్ప,గ్రామ సర్పంచ్ బిజీ మహేశ్వరి పాల్గొన్నారు. రైతులతో కలసి ఎద్దులను అలంకరించి భూమి పూజ చేసి విత్తనం గొర్రు కట్టి పంట సాగు ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్లో పం టలు సాగు చేసుకునేందుకు రైతులు ఉత్సాహంగా ఎద్దులతో నాగళ్ళు,మడ కలే గొర్రు, గుంటకలతో వ్యవసాయ సాగును ప్రారంభించడం శుభ పరిణామ మన్నారు. వ్యవసాయ రంగంలో వృద్ధి సాధించాలని వారు ఆకాంక్షించారు. ఈ ఏడాది వర్షాలు సమృద్ధిగా కురిసి రైతులు వేసిన పంటలు మంచి దిగుబడులు రావాలని, పండిన పంటలకు కనీస మద్దతు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్య క్రమంలో ఈ కార్యక్రమంలో సీపీఐ ఎమ్మిగనూరు పట్టణ కార్యదర్శి జి.రంగన్న, రైతు సంఘం నాయకులు బిజీ విరుపాక్షి నాయుడు, మల్లికార్జున గౌడ్, రామలింగన్న, కృష్ణ, మాదన్న, సత్తన్న రామ చంద్రప్ప గౌడ్, గోరంట్ల యోహాన్, శంకరన్న, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఆలూరులో : ఏరువాక పౌర్ణమి వేడుకలు శని వారం సీపీఐ, ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో ఆలూరు పట్టణంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి పి రామాంజనేయులు మాట్లాడుతూ ఏరువాక సాగు వ్యవసాయానికి ఏరువాక పౌర్ణమి ఉన్న ప్రాధాన్యతను నాడు కవులు పాలటల రూపంలో కూడా వివరించారన్నారు. రైతాంగ వ్యవసాయ పనులకు శ్రీకారం చుట్టి ఆనంద డోలికలు తెలియాడే ఒక మహోత్సవమన్నారు. పూర్వకాలం నుంచి మన వ్యవసాయ రుతువులు నక్షత్రాలు ఆధారంగా జరిగేవి. పౌర్ణమి రోజు రైతులు అరకులు కట్టి పనులు ప్రారంభిస్తారు. వర్షం లో తొలకరి జల్లులు ఆగామనముతో మన రైతులు ఆనందోత్సవాలు మధ్య పొలం దుక్కి దున్ని వ్యవసాయ పనులు తొలిసారిగా ప్రారంభించే ప్రక్రియ ఈ ఏరువాక పౌర్ణమన్నారు. ఆరోజు రైతులు తమ పశువులను వ్యవసాయ పనిముట్లు అలంకరించి నవధాన్యాలు విత్తనాలు తమ భూముల్లో మంచి పంటలు పండాలని ప్రార్థిస్తారు. భూమితో పాటు పశువులు వ్యవసాయ పనిముట్లు పూజలు నిర్వహిస్తారు. తమ పొలాల్లో ఎద్దులతో నాగలి కట్టి దుఃఖి దున్నటాన్ని ఏరువాక అంటారన్నారు. రైతు సంఘం మండల సహాయ కార్యదర్శి పులి, రంగన్న ఏఐటీయూసీ తాలూకా అధ్యక్షుడు శివ, శేఖర్,నాగరాజు బండయ్య, రాముడు, శ్రీను, పరమేశు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

కారు, బైక్ ఢీ.. ఒకరి మృతి

విశాలాంధ్ర-కోసిగి: మండల పరిధిలోని కామన్ దొడ్డి గ్రామానికి చెందిన గౌళ్ళ.మల్లయ్య (61)అనే రైతు కోసిగి గ్రామానికి తన పొలంలో పత్తి నాటడానికి శనివారం పత్తి విత్తనాలు తీసుకొస్తున్న సమయంలో గ్రామ సమీపాన మలుపు వద్ద ఎదురుగా కారు ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు.ఈ ప్రమాదంలో మృతుడి తలకు బలంగా తీవ్ర గాయాలు అయ్యాయి. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.మృతుడికి భార్య ఉలిగమ్మ , ఇద్దరు కూతుర్లు ఒక కుమారుడు ఉన్నారు. మృతుడి కుటుంబ సభ్యులకు రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

నిజాయితీ, చిత్తశుద్ధితో పనులు చేయండి

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : పట్టభద్రులైన ఇంజనీరింగ్ విద్యార్థులు తమ భవిష్యత్తుతో పాటు దేశ అభ్యుద్ధికి నిజాయితీ, చిత్తశుద్ధి , విధేయతతో కృషి చేయాలని నీతి ఆయోగ్ సభ్యులు డాక్టర్ వీకే సరస్వత్ కోరారు. శనివారం ఉదయం జగన్నాథ్ గట్టుపై ఉన్న ఐఐఐటీడీఎం ఆడిటోరియం నందు జరిగిన స్నాతకోత్సవంలో నీతి ఆయోగ్ సభ్యులు డాక్టర్ వి.కె.సరస్వత్ పట్టభద్రులైన విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఉద్యోగాలు కానీ వ్యాపారాలు, ఇతర ఏ కార్యక్రమాలైనా నిజాయితీ, చిత్తశుద్ధి, విధేయతతో కార్యక్రమాలు నిర్వహించి తమ అభివృద్ధి మరియు దేశ అభివృద్ధికి పాటుపడాలని కోరారు. ఇక్కడి అధ్యాపకులు పరిశోధనల తో కర్నూలు ఐఐఐటీడీఎం దేశం లోనే అగ్రగామిగా నడిపిస్తున్నారని ఆయన అభినందించారు. నానో టెక్నాలజీ, డేటాసైన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్ మన జీవితాన్ని మార్చడంలో కీలక పాత్ర పోషిస్తాయని ఆయన అన్నారు. అభివృద్ధి చెందిన దేశాలతో పోల్చితే భారతీయ సైన్స్, పరిశోధనలు భారతదేశంలోనే చాలా అందుబాటులో ఉన్నాయన్నారు. పట్టణ వలసలను నియంత్రించ దానికి గ్రామీణ సమస్యలను పరిష్కరించ దానికి కొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని అన్వేషించాల్సిన అవసరం ఉందని ఆయన విద్యార్థులకు సూచించారు. డాక్టర్లు, ఇంజనీర్లు, శాస్త్రవేత్తలు, నాయకులు తదితర రూపాల్లో యువత దేశానికి మూల స్తంభాలుగా నిలుస్తారని, లక్ష్యాన్ని నిర్దేశించు కోవాలని విద్యార్థులకు మార్గనిర్దేశం చేశారు. ముఖ్య అతిథి నీతి ఆయోగ్ సభ్యులు వీకే సరస్వత్ నుంచి ఐదుగురు విద్యార్థులు బంగారు పతకాలు అందుకు న్నారు. కార్యక్రమంలో ఐఐఐటీడీఎం కర్నూలు వ్యవ స్థాపక డైరెక్టర్ ప్రొఫెసర్ డీవీఎల్ఎన్ సోమ యాజులు, ఐఐటీ తిరుపతి డైరెక్టర్ ప్రొఫెసర్ సత్య నారాయణ, ఎన్ఐటీ రాయ్‌పూర్ డైరెక్టర్ ప్రొఫెసర్ రమణారావు. గురుమూర్తి, రిజిస్ట్రార్, ఐఐఐటీడీఎం, సెనేటర్‌లు, డీన్‌లు, ఇన్‌స్టిట్యూట్ హెడ్‌లు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల నివారణకు కట్టుదిట్టమైన చర్యలు

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా కట్టుదిట్టమైన నివారణ చర్యలు తీసుకుంటున్నట్లు నగర పాలక సంస్థ అదనపు కమిషనర్ రామలింగేశ్వర్ చెప్పారు. శనివారం నూతన కౌన్సిల్ హాలులో ఇంజినీరింగ్, ఆరోగ్య విభాగాల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ ఈఎస్ఎల్ఆర్ ట్యాంకులను ప్రతి రెండు వారాలకు ఒకసారి శుభ్రం, ప్రతిరోజూ క్లోరినేషన్ చేయాలని, అలాగే ట్యాంకుల పరిసరాలను శుభ్రంగా ఉంచి బ్లీచింగ్ పౌడర్ చల్లాలని తెలిపారు. సచివాలయ పరిధిల్లో ప్రతిరోజు వాటర్ శాంపిల్స్ తీసుకోవాలని, పైపు, ట్యాప్ లీకేజీలు ఉంటే వెంటనే సరి చేయాలన్నారు. నీటి నిల్వలకు అవకాశం లేకుండా గుంతలు వెంటనే పూడ్చాలని, ఎక్కడ కూడా ఏమాత్రం నీటి నిల్వలకు ఆస్కారం లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వీటిన్నింటికి రిజిస్టర్ పెట్టి అందులో నమోదు చేయాలన్నారు. శానిటేషన్ సెక్రటరీలు, ఆరోగ్య సహాయకులు ప్రజలకు అవగాహన కల్పించాలని, కరపత్రాలు, బ్యానర్లతో అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. సీజనల్ వ్యాధులు ఎక్కడైనా నమోదు అయితే వెంటనే యాప్‌లో అప్లోడ్ చేయాలన్నారు. యాంటీ లార్వా, యాంటీ మస్కిటో ప్రక్రియలను నిర్మూలించాలన్నారు. కార్యక్రమంలో ఆరోగ్యధికారి విశ్వేశ్వర రెడ్డి, ఎంఈ షాకీర్, శానిటేషన్ సూపర్వైజర్ నాగరాజు, డిఈఈలు, ఏఈలు, శానిటేషన్ ఇంస్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి

విశాలాంధ్ర - హెరాళగుంద : మేజర్ గ్రామపంచాయతీ సర్వసభ్య సమావేశం పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ చలువాది రంగమ్మ ఆధ్వర్యంలో శనివారం జరిగింది. సర్పంచ్ చెలువాది రంగమ్మ మాట్లాడుతూ కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు విడుదల చేసిన నిధులతో గ్రామాభివృద్ధి చేపట్టామని గ్రామంలో మంచినీరు, పారిశుద్ధ్యం లోపించకుండా చర్యలు చేపట్టామని అలాగే గ్రామంలో సీసీ రోడ్లు డ్రైనేజీలు నిర్మించామని అన్నారు. గ్రామ కార్యదర్శి రాజశేఖర్ గౌడ్ మాట్లాడుతూ పంచాయతీ నిధులు, విధులు, పంచాయతీ ఆదాయం, ఖర్చుల సమావేశంలో గురించి వివరించారు. గ్రామంలో జరిగిన అభివృద్ధి పనులు, ఇంటి పన్ను వసూళ్లు, కొళాయి పన్ను వసూళ్ల గురించి తెలిపారు. పంచాయతీ పరిధిలోని వారపు సొంత మార్కెట్, బస్టాండు వాహనాల రుసుము వసూళ్లు, కమేళా నిర్వహణ వేలం పాటలను ఈనెల 27న నిర్వహిస్తామని వేలంపాటలో పాల్గొనేవారు లక్షల రూపాయలు డిపాజిట్ చెల్లించి వేలంపాటలో పాల్గొనాలని కోరారు. గతంలో వారపు సంత మార్కెట్ వేలంపాట పాడిన వారు డబ్బు కట్టకపోవడంతో ఏడు లక్షల 72 వేల రూపాయలు మొండి బకాయి నిలిచి ఉందని వెంటనే మొండి బకాయిలు చెల్లించన వారికి నోటీసులు జారీ చేసి వసూలు చేస్తామన్నారు .కమ్యూనిస్టు కాలనీలో లక్ష రూపాయలు ఖర్చు చేసి త్రాగునీటి సౌకర్యాలు కల్పించామని ఇంటి గుత్తలు కట్టించుకున్నామని ఎన్నో ఏళ్ల నుండి గుడిసెలు వేసుకుని జీవిస్తున్న వారికి పట్టాలు ఇవ్వాలంటూ వార్డు మెంబర్లు డిమాండ్ చేశారు. సమావేశంలో వార్డు మెంబర్లు విద్యుత్, త్రాగునీరు, పారిశుద్ధం ప్రజా సమస్యలపై వార్డు మెంబర్లు చర్చించారు సమావేశంలో వార్డ్ మెంబర్లు లింగమ్మ, చిన్న మల్లయ్య శశిధర్, ఖాదర్ బాష, హమీద్, అబ్దుల్ రెహమాన్, సుభాన్, గ్రామ పెద్ద వంప పాల్గొన్నారు.

వైసీపీ కార్యాలయాన్ని స్వాధీన పర్చుకోవాలి

విశాలాంధ్ర బ్యూరో -కర్నూలు : వైసీపీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి తన ఐదేళ్ల పాలనలో ఎక్కడికక్కడ ప్రభుత్వ స్థలాలను కబ్జా చేసుకునేలా తన పార్టీ క్రింది స్థాయి నాయకు లను, గూండాలను ప్రోత్సాహించారనీ టీడీపీ జిల్లా అధ్యక్షులు పి.తిక్కారెడ్డి తెలిపారు. శనివారం కర్నూలు నగరం నడిబొడ్డున ఉన్నటువంటి ఆగ్రోఇండస్ట్రీస్ కార్పోరేషన్ స్థలాన్ని ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమించుకొని కార్యాలయ నిర్మాణాన్ని చేపట్టి కోట్లాది రూపాయల విలువచేసే స్థలాన్ని లీజు, అప్రూవల్ లేకుండా నిర్మాణాలు చేపట్టి విశాఖ రుషికొండ ప్యాలెస్‌ను మించి నిర్మాణం చేశారన్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా చేపట్టిన ఈ భవనాన్ని తక్షణమే ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలనీ టీడీపీ పార్లమెంట్ అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి రాష్ట్ర పరిశ్రమలశాఖ మంత్రి టీజీ భరత్‌ని పత్తికొండ శాసనసభ్యులు కేఈ శ్యాంబాబు, కె.తుగ్గలి నాగేంద్రతో కలిసి విజ్ఞప్తిచేశారు.

చట్టాలపై అవగాహన సదస్సు

విశాలాంధ్ర-కర్నూల్ ఎడ్యుకేషన్: కర్నూలు జిల్లా కోర్టు హాలులో న్యాయమూర్తులకు చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. కర్నూలు జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీనివాస రావు నేతృత్వంలో ఉమ్మడి కర్నూలు జిల్లా వ్యాప్తంగా విధులు నిర్వహిస్తున్న న్యాయమూర్తులకు కొత్తగా అమెండ్మెంట్ అయినటువంటి క్రిమినల్ చట్టాలపై అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎన్ శ్రీనివాసరావు తో పాటు న్యాయమూర్తులు భూపాల్ రెడ్డి, ప్రతిభా దేవి, పాండురంగారెడ్డి, మురళీకృష్ణ, వాసు, జిల్లా వ్యాప్తంగా ఉన్న న్యాయమూర్తులు తదితరులు హాజరయ్యారు.అవగాహన సదస్సు కర్నూలు జిల్లా కోర్టు హాలులో న్యాయమూర్తులకు చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. కర్నూలు జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీనివాసరావు నేతృత్వంలో ఉమ్మడి కర్నూలు జిల్లా వ్యాప్తంగా విధులు నిర్వహిస్తున్న న్యాయమూర్తులకు కొత్తగా అమెండ్మెంట్ అయినటువంటి క్రిమినల్ చట్టాలపై అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎన్ శ్రీనివాసరావు తో పాటు న్యాయమూర్తులు భూపాల్ రెడ్డి, ప్రతిభా దేవి, పాండురంగారెడ్డి, మురళీకృష్ణ, వాసు, జిల్లా వ్యాప్తంగా ఉన్న న్యాయమూర్తులు తదితరులు హాజరయ్యారు.

కర్నూలునే తొలిసారిగా చిన్న వయసులో ఓపెన్ హార్ట్ సర్జరీ

- ఏడు నెలల బాబుకు గుండెలో రంధ్రం
- 2 వేల మందిలో ఒక్కరికే వచ్చే అరుదైన డీఓఆర్‌వీ సమస్య
- ఆరోగ్య శ్రీలో ఉచితంగా శస్త్రచికిత్స

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : చిన్నపిల్లలకు గుండెలో రంధ్రం పడటం లాంటివి కొంత ఎక్కువగానే చూస్తుంటాం. ప్రతి వెయ్యి మంది పిల్లల్లో ముగ్గురి నుంచి నలుగురికి ఇలా జరుగుతుంటుంది. గుండెలో 12 మిల్లీమీటర్లు పడటంతో పాటు రక్తనాళాల కనెక్షన్లు సరిగా లేకపోవడం అనే డీఓఆర్‌వీ సమస్య అత్యంత అరుదుగానే వస్తుంది. ప్రతి 2 వేల మంది పిల్లల్లో ఒక్కరికి మాత్రమే ఇలా సంభవించే అవకాశం ఉంటుంది. ఇలాంటి అరుదైన సమస్య ఉన్న ఏడు నెలల బాబుకు కర్నూలులోని కిమ్స్ ఆస్పత్రిలో శస్త్రచికిత్స చేసి, నయం చేశారు. కర్నూలు జిల్లాలోనే ఇంత చిన్న వయసు పిల్లలకు ఓపెన్ హార్ట్ సర్జరీ చేయడం ఇదే మొదటిసారి కావడం విశేషం. ఇందుకు సంబంధించిన వివరాలను ఆస్పత్రికి చెందిన ప్రముఖ చిన్నపిల్లల గుండె వైద్య నిపుణులు డాక్టర్. మహమ్మద్ ఫారూఖ్ తెలిపారు. కర్నూలు జిల్లా పత్తికొండ ప్రాంతానికి చెందిన దంపతులు. వీరు నిత్య వ్యవసాయ కూలీలు మొదటి సంతానంగా మగ పిల్లవాడు పుట్టాడు. కొంత కాలం వరకు బాగానే ఉన్నా, ఇటీవల బాబుకు బాగా ఆయాసం వస్తోంది. దీంతో పలువురు వైద్యులకు చూపించగా, గుండె సమస్య ఉందని చెప్పారు. దాంతో కర్నూలు కిమ్స్ ఆస్పత్రికి తీసుకొచ్చారు. ఇక్కడ పరీక్షించగా, బాబుకు తీవ్రమైన గుండె సమస్య ఉన్నట్లు తేలింది. దాన్ని డీఓఆర్‌వీ అంటారు. వైద్య పరిభాషలో మాల్ ఎలైన్డ్ కోనోవెంట్రిక్యులర్ వీఎస్‌డీ అంటారు. అంటే గుండెలో పెద్ద రంధ్రంతో పాటు గుండె రక్త నాళాలు సరిగా అనుసంధానం కాకపోవడం. దాంతో బాబుకు ఓపెన్ హార్ట్ సర్జరీ చేసి, సరిచేయాలని నిర్ణయించాం. కన్సల్టెంట్ కార్డియో థొరాసిక్, వాస్కులర్ సర్జన్ డాక్టర్ భరత్ సిద్ధార్థ, కన్సల్టెంట్ పీడియాట్రిక్ కార్డియాక్ అనెస్థెటిస్ట్ డాక్టర్ వలజ జోష్న, పెర్ఫ్యూజనిస్ట్ జీవీ రమేష్ రెడ్డిలతో కూడిన బృందం దాదాపు మూడు గంటల పాటు శ్రమించి మొత్తం సరిచేసింది. అనంతరం పీడియాట్రిక్ కార్డియాక్ ఐసీయూలో బాబును కంటికి రెప్పలా కాపాడుకున్నాం. శస్త్ర చికిత్స చేసిన 6 గంటల తర్వాత వెంటిలేటర్ కూడా తొలగించాం. అప్పటికి బాబు సాధారణంగా శ్వాస తీసుకోగలు గుతున్నాడు. శస్త్రచికిత్స జరిగిన రెండు రోజుల తర్వాత ఐసీయూ నుంచి మామూలు గదికి తరలించాం. అన్నీ బాగున్నా యనుకున్న తర్వాత డిశ్చార్జి చేశాం. ఇప్పుడు బాబు పూర్తి ఆరోగ్యంతో ఉండి, కొంత బరువు కూడా పెరిగాడు. చురుగ్గా ఆడుకుంటున్నాడు. ఎలాంటి ఇబ్బందీ లేక పోవడంతో తల్లిదండ్రులతో పాటు వైద్య బృందం ఎంతగానో సంతోషించారు. ఆరోగ్య శ్రీలో ఉచితంగా ఈ శస్త్రచికిత్స జరిగిందని అని డాక్టర్ వివరించారు.

యోగ పోటీల్లో కేశవరెడ్డి విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర - కర్నూలు: ఒలంపిక్ డే రన్‌లి పురస్కరించుకొని ఒలంపిక్ డేలి సందర్భంగా జిల్లా లియోగ సంఘం వారి ఆధ్వర్యంలో జిల్లాస్థాయి అంతర్ పాఠశాలల యోగా పోటీలు నగరంలోని అవుట్ డోర్ స్టేడియంలో జరిగాయి. ఆ పోటీలలో నగరంలోని వెంకటరమణ కాలంలోని కేశవరెడ్డి విద్యార్థులు అద్భుతమైన ప్రదర్శనలతో ప్రతిభను చాటారు. వారిలో వరుణ్ (5వ తరగతి) మోక్షిత్ (6వ తరగతి) మోక్షిత్ (6వ తరగతి) రోహిత్ (7వ తరగతి) ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకున్నారు, కీర్తన (5వ తరగతి) యువన్ (5వ తరగతి) హర్షిత్ (6వ తరగతి) హర్షాన్విత (7వ తరగతి) తృతీయ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా కేశవరెడ్డి పాఠశాలల వ్యవస్థాపక అధ్యక్షులు యన్. కేశవరెడ్డి మాట్లాడుతూ నేడు సరైన వ్యాయమం లేక నిరంతర పని భారము చేత మానసిక ఒత్తిడికి గురై చాలామంది ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారు. అందుచేత ప్రతి ఒక్కరు యోగాసనాలతో తమ ఆరోగ్యాలను కాపాడుకోవాలన్నారు. చదువులతో పాటు ఆరోగ్యాన్ని కాపాడుకునే యోగా లాంటి ఆసనాలు ప్రతినిత్యం తమ విద్యార్థుల చేత చేయిస్తూ, వారి ఆరోగ్య విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవడంలో కేశవరెడ్డి పాఠశాలలు ఎల్లప్పుడూ ముందుంటాయన్నారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, యాజమాన్య సిబ్బంది పాల్గొన్నారు.

నాటు సారా స్థావరాలపై విస్తృతంగా దాడులు

విశాలాంధ్ర - క్రైం కర్నూలు : బంగారుపేటలో నాటుసారా స్థావరాలపై శని వారం ఉదయం జిల్లా ఎస్పీ జి. కృష్ణ కాంత్ ఆదేశాల మేరకు కర్నూలు సబ్ డివిజన్ డిఎస్పీ కె. విజయ శేఖర్ ఆధ్వర్యంలో కర్నూలు రెండవ పట్టణ పోలీసులు , సెబ్ పోలీసులు కలిసి కర్నూలు బంగారు పేటలో నాటు స్థావరాలపై దాడులు నిర్వహించారు. ఈ కార్డన్ సెర్చ్ ఆపరేషన్ దాడుల్లో 2 వేల 400 వందల లీటర్ల నాటు సారా ఊట బెల్లం ను ధ్వంసం చేశారు. 150 లీటర్ల నాటు సారా , 100 కేజీల నల్లబెల్లం ను స్వాధీనం చేసుకున్నారు. కర్నూలు డిఎస్పీతో పాటు కర్నూలు టు టౌన్ సీఐ ఇంథియాజ్ బాషా, కర్నూలు ఒకటవ పట్టణ సీఐ పవన్ కుమార్, కర్నూలు నాల్గో పట్టణ సిఐ శంకరయ్య, కర్నూలు సెబ్ సిఐ నరసనాయుడు తదితరులు పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర కర్నూలు/నంద్యాల
www.visalaandra.com
కర్నూలు, ఆదివారం 23, జూన్ 2024

భూ నిర్వాసిత రైతులకు న్యాయం చేస్తాం : ఆర్డీవో

విశాలాంధ్ర- చిప్పగిరి: రైల్వే ప్రాజెక్టు నిర్మాణం కోసం భూములు కోల్పోతున్న రైతులకు న్యాయం చేస్తామని పత్తికొండ డివిజన్ ఆర్డీవో రామలక్ష్మి తెలిపారు. శనివారం ఆలూరు నియోజకవర్గం మండల కేంద్రమైన చిప్పగిరి గ్రామ వద్ద నూతన రైల్వే ప్రాజెక్టు నిర్మాణ పనులు చేపట్టేందుకు మండల తహశీల్దార్ పద్మజ ఆధ్వర్యంలో రైతుల భూములను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనంతపురం జిల్లా గుంతకల్లు రైల్వే డివిజన్లోని గుంతకల్లు పడమటి క్యాబిన్ నుండి మండల పరిధిలోని నంచర్ల గ్రామం మల్లప్ప గేటు రైల్వే స్టేషన్ వరకు దాదాపు 5.5 కిలోమీటర్ల పొడుగునా నూతన రైల్ ఓవర్ రైల్ ప్రాజెక్టును నిర్మించేందుకు రైల్వే అధికారులు ఆదేశాలు జారీ చేయడంతో ఇందుకు గాను స్థల పరిశీలన చేపట్టడం జరిగిందన్నారు. రైల్ ఓవర్ రైల్ ప్రాజెక్టు నిర్మాణం కొరకు మండల కేంద్రమైన చిప్పగిరి గ్రామానికి చెందిన రైతులకు సంబంధించిన 25.99 ఎకరాలు, దౌల్తాపురం గ్రామ రైతులకు సంబంధించిన7.98 ఎకరాల భూములను రైతుల నుండి భూములను తీసుకోవలసిన అవసరం ఉందన్నారు. రైల్ ఓవర్ రైల్ ప్రాజెక్టు కొరకు భూములు కోల్పోతున్న రైతులకు తగిన న్యాయం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో చిప్పగిరి తాసిల్దార్ పద్మజ, మండల సర్వేయర్ నారాయణ, రైల్వే ఇంజనీర్ ఆనంద్, రెవెన్యూ కార్యదర్శులు తిమ్మప్ప, రంగన్న తదితరులు పాల్గొన్నారు.

క్రీడా స్ఫూర్తితో ఒలింపిక్ దినోత్సవ వేడుకాలు

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : క్రీడా కాంతులతో గురువారం కర్నూల్ నగర కూడళ్లలో క్రీడా జ్యోతుల దేదీవ్యమనంగా వెలిగాయి. కర్నూలులో ఒలింపిక్ డినోత్స వాని క్రీడలోకం ఘనంగా నిర్వహించారు .జిల్లా ఒలింపిక్ సంఘం జిల్లా క్రీడా శాఖ సంయుక్త ఆధ్వర్యం లో ఒలింపిక్ దినోత్సావం జరిగింది . కర్నూలులోని ఐదు కూడళ్ళ ఆయన స్టడీయూ, వన్ టౌన్ పోలీస్ స్టేష, చెన్నంమ్మ సర్కిల్లో, బీటీ కాలేజీ బీ కాంప్ నుండి క్రీడా జ్యోతులను చేతపట్టుకుని నగర వీధుల గుండా పరుగు తీశారు ఒలింపిక్ చైర్మన్ కేయి ప్రభాకర్ స్టేడియంలో ప్రారంభించగా, నగర మేయర్ బీవై రామయ్య, ఎస్వీ మోహన్ రెడ్డి, బీటీ కాలేజి దగ్గర ప్రారంభించారు. చెన్నమ్మ సర్కిల్లో యోగ సంఘం రాష్ట్ర చైర్మన్ జిల్లా ప్రైవేట్ విద్య సంస్థల అధ్యక్షుడు బి వాసుదేవయ్య, ఎంఈవో శ్రీనివాసులు, వన్ టౌన్ కదిలిలో సిఐ నాగ శేఖర్ ప్రారంబించారు. ఏపీఎస్పి రెండోవ పట్టాలం డి వైస్ పి మహబూబ్ బాష, ఆర్ఐ కృష్ణమూర్తి, ఆర్ఎస్ఐ రామాంజనేయులు ప్రారంభించారు. ఐదు కూడళ్లలో నుండి రాజ్‌విహార్ చేరుకు న్నారు. అనంతరం 5 జ్యోతులతో మౌర్యా ఇన్ మీదుగా స్టేడియం చేరుకు న్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ బీవై రామయ్య, కర్నూలు మాజీ ఎంపి సంజీవ్ కుమార్, ఒలింపిక్ చైర్మన్ కేఈ ప్రభాకర్, మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్ రెడ్డి పాల్గొన్నారు. చిన్నారులకు ఆటలు ముద్దు సెల్‌ఫోన్ అనే నినాదం మేయర్ రామయ్య ఉద్బోధించారు. మాజీ ఎమ్మెల్యే మోహన్ రెడ్డి మాట్లాడుతూ సమాజంలో క్రీడాకారులకు, సైంటిస్ట్‌లకు ఉన్న గుర్తింపు ఎవరు ఉండరన్నారు. మాజీ ఎంపి సంజీవ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు ప్రాథమిక దశ నుండి క్రీడాలను సాధన చేయలని తప్పక మంచి గుర్తింపు వస్తుందన్నారు. క్రీడలకు ప్రభుత్వం పెద్ద పీట వేసిందన్నారు. క్రీడా శాఖ సీఈఓ రమణ మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల పట్ల ఆకర్షితులై క్రీడా సాధన చేసినప్పుడే క్రీడా ఉతీర్ణత శాతం పెరిగి ఒలింపిక్‌లో భారత్‌కు పతకాలు వస్తాయన్నారు.

ఫిజియోథెరపీపై శిక్షణా కార్యక్రమం

విశాలాంధ్ర - చాగలమర్రి : చాగలమర్రి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ఫిజియోథెరపీ గురించి శిక్షణా కార్యక్రమము శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫిజియోథెరపి వైద్యులు రమేష్, మహేష్, మెడ, మోకాలి, నడుము నొప్పులు రాకుండా ఎటువంటి ముందు జాగ్రత్తలు తీసుకోవాలి, సెల్‌ఫోన్ ఎక్కువగా ఉపయోగించడం వలన కలిగే దుష్ఫలితాలు ఎలా ఉంటాయి, సెల్ ఫోన్ రేడియేషన్ బారిన పడకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి, ఎలాంటి ఆహారము తీసుకోవాలి, ఎలాంటి నీరు తాగాలి అనే విషయాలను డాక్టర్లు వివరంగా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఈఓలు అనురాధ, న్యాంతుల్లా, ప్రధానోపాధ్యాయులు కోటయ్య, విజయలక్ష్మి, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

డీజీపీని కలిసిన కర్నూలు ఎంపీ

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : రాష్ట్ర డీజీపీ ద్వారక తిరుమల రావును కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు మర్యాద పూర్వకంగా కలిసారు. శనివారం మంగళగిరిలోని డీజీపీ కార్యాలయంలో ఏపీ పోలీస్ బాస్‌ని కలిసిన ఎంపీ పుష్పగుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ నాగరాజు జిల్లాలో నేరాల పై డిజీపీ తిరుమల రావు తో చర్చించారు.

జనసేనానిని కలిసిన ఎమ్మిగనూరు ఇంఛార్జి రేఖగౌడ్

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు : జనసేన పార్టీ అధ్యక్షులు ,ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్‌ని శనివారం జనసేన పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంఛార్జి రేఖగౌడ్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పరిస్థితులను అధినేతకు వివరించినట్లు మీడియాకు తెలిపారు. ఎమ్మిగనూరులో అధికంగా అన్ని వర్గాల ప్రజలు చేనేత రంగాన్ని నమ్ముకున్నారని నేత కార్మికులను అన్ని విధాలుగా ఆదుకోవాలకోరినట్లు తెలిపారు. నియోజకవర్గ పరిధిలోనీ చాలా గ్రామాల్లో దశాబ్దాలుగా నెలకొన్న త్రాగునీరు మరియు సాగునీటి సమస్య తీవ్రంగా ఉందని శాశ్వత పరిష్కారం కోసం అన్ని విధాలుగా ఆదుకోవాలని పవన్ కళ్యాణ్ ను కోరినట్లు తెలిపారు, సానుకూలంగా స్పందించిన పవన్ ఎంతో నమ్మకంతో ప్రజలు కూటమి ప్రభుత్వాన్ని భారీ విజయంతో గెలిపించారని వారు ఎదుర్కొనే సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా పరిష్కారం కోసం పనిచేస్తే తమ సహకారం ఎప్పుడు ఉంటుందని హామీ ఇచ్చారన్నారు. జిల్లాల వారీగా జనసేన అధ్యక్షులు త్వరలోనే కార్యకర్తలతో సమావేశాలు నిర్వహిస్థారని చెప్పడం జరిగిందన్నారు, మొదటగా రాయలసీమ జిల్లాల నుంచే సమావేశలను ప్రారంభించేలా ప్రతి నియోజకవర్గ జనసేన నాయకులను క్రియాశీలక కార్యకర్తలతో సమావేశాలు నిర్వహించే వరకు పార్టీ కోసం అహర్నిశలు కష్టపడిన ప్రతి కార్యకర్తకు అండగా నిలబడాలని ,కష్టపడి పనిచేసిన ప్రతి జన సైనికుడికి పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని అధినేత పవన్ సూచించినట్లు రేఖగౌడ్ తెలిపారు.

నీట్ పరీక్షను కేంద్ర ప్రభుత్వం రద్దు చేయాలి

విశాలాంధ్ర - నందికొట్కూరు: నీట్ పరీక్షను కేంద్ర ప్రభుత్వం రద్దు చేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆది అన్నారు. శనివారం విలేకరులతో మాట్లాడుతూ దేశవ్యాప్తంగా నిర్వహించే నీట్ పరీక్ష ప్రశ్నాపత్రాలు ఒకరోజు ముందే లీక్ అయినప్పటికీ పాలక ప్రభుత్వం ఎగ్జామ్ నిర్వ హించిందిని 67 మంది విద్యార్థులకు 720కి 720 మార్కులు వచ్చాయని, గత సంవత్సరం చూసుకుంటే ఒకరు లేదా ముగ్గురికి ఫుల్ మార్కులు వచ్చాయి కానీ ఈ సంవత్సరం 67 మందికి ఏ విధంగా పూర్తి మార్పులు వచ్చాయో ప్రభుత్వం తెలియజేయాలన్నారు. నిబంధనల ప్రకారం 719, 718,717 ఈ విధంగా ఎప్పటికీ మార్కులు ఇవ్వడం సాధ్యం కాదని కానీ కొంతమందికి 719, 718, 717 మార్కులు వచ్చాయన్నారు. ఎందుకు వచ్చాయని విద్యార్థి సంఘాలు ఆందోళన చేస్తే విద్యార్థులు పరీక్షా కేంద్రానికి లేటుగా వచ్చారని అందుకోసం గ్రేస్ మార్కులు కల్పించామన్నారు కానీ ఏ విధంగా ఎన్ని గ్రేస్ మార్కులు ఇచ్చారు అనేది ఇంతవరకు కేంద్ర ప్రభుత్వం దానిమీద స్పష్టమైన హామీ ఇవ్వలేదని. ఒక్కొక్క పేపర్ ను 30 లక్షలకు అమ్ముకున్నట్లు బీహార్లో ఒక గ్యాంగ్ పోలీసుల ఎదుట ఒప్పుకున్నా కేంద్ర ప్రభుత్వం కానీ కేంద్ర విద్యా శాఖ మంత్రి అయిన ధర్మేంద్ర ప్రధాన్ కానీ నీట్ పరీక్ష ఎగ్జామ్ లీక్ కాలేదని చెప్పడం జరుగుతోందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించే నీట్ ప్రశ్నాపత్రాలు లీకయ్యాయని చెబుతున్న వారికి ఎగ్జామ్ నిర్వహించకుండా మొన్నటికి మొన్న నీట్ ఎగ్జామ్ పేపర్ లీక్ అయిందని ఎగ్జాం క్యాన్సిల్ చేశారు. లీకైనందున నీట్ ఎగ్జాం కూడా రద్దుచేసి మళ్లీ నిర్వహించి పేపర్ లీక్ చేసిన వారిపై క్రిమినల్ యాక్టు కింద కేసులు నమోదు చేసి విధుల పట్ల అలసత్వం వహించిన కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలన్నారు.

అటవీ ప్రాంతంలో ట్రైనీ ఐఏఎస్‌ల బృందం

విశాలాంధ్ర - నంద్యాల : 2023 బ్యాచ్‌కు చెందిన ట్రైనీ ఐఏఎస్‌ల బృందం బైర్లూటి నల్లమల్ల అటవీ ప్రాంతంలో పర్యటించింది. శనివారం ఏపీ దర్శన్ ప్రోగ్రామ్ కింద నాగార్జునసాగర్ శ్రీశైలం-పులుల అభయారణ్యంపై ప్రాజెక్టు రిపోర్టు తయారు చేసేందుకు ట్రైనీ ఐఏఎస్ ల బృంద అధికారులైన సిహెచ్ కళ్యాణి, హిమవంశీ, ఎస్. జగన్నాథ్, వినూత్న, భావన, శుభం నోకల్ తదితరులు బైర్లూటి నల్లమల్ల అడవుల్లో పర్యటించి ప్రాజెక్టు రిపోర్టుకు అవసరమైన వివరాలు సేకరించారు. జిల్లా కలెక్టర్ డా.కె.శ్రీనివాసులు, జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డిలు ట్రైనీ ఐఏఎస్ ల బృందాన్ని కలిసి జిల్లా అడ్మినిస్ట్రేషన్, నైసర్గిక స్వరూపము, అటవీ విస్తీర్ణం తదితర అంశాలపై వివరించారు. ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి రవీంద్రనాథరెడ్డి చెంచుగూడెంలలో నివసిస్తున్న గిరిజనుల జీవన విధానం, అటవీ ఉత్పత్తులపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ట్రైనీ ఐఏఎస్‌ల బృందానికి కలెక్టర్, జాయింట్ కలెక్టర్లు గుర్తుగా నంది విగ్రహ జ్ఞాపికలను అందచేశారు. అనంతరం చెంచుగూడెంలలో నివసిస్తున్న గిరిజనులతో ట్రైనీ ఐఏఎస్‌ల బృంద అధికారులు ముచ్చటించి ప్రాజెక్ట్ రిపోర్టుకు అవసరమైన వివరాలు సేకరించారు.

ఆదర్శ ఉద్యోగుల అభినందన సభ

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు : డిపోలో ఆదర్శ ఉద్యోగుల అభినందన సభ నిర్వహించి వారిని అభినందించి ప్రశంసా పత్రాలు అందచేశారు. శనివారం ఎమ్మిగనూరు డిపో మేనేజర్ బి అమర్నాథ్ అధ్యక్షత వహించి ఆదర్శ ఉద్యోగులకు నగదు బహుమతితో పాటు ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కండక్టర్, డ్రైవర్లు ఏపీఎస్ ఆర్టీసీకి మూల స్తంభాలని వారు ప్రయాణికులతో సత్సంబంధాలు ఉండి ఏపీఎస్ఆర్టీసీ సంస్థ యొక్క కీర్తిని శిఖరాలకు చేర్చే వారిని డిపోలోని ఉద్యోగులలో బెస్ట్ కేఎంపీఎల్‌లు తెచ్చినటువంటి డ్రైవరు ఎన్ఎస్ ఈరన్న సీహెచ్. సుభాష్ చంద్రమోహన్ బాబు లకు నగదు పురస్కారాన్ని ఇస్తూ వారికి ప్రశంస పత్రాలను డిపో మేనేజర్ చేతుల మీదుగా అందించి అభినందించారు. ఇదే క్రమంలో డిపోకు గేమ్లు పెరగడానికి కారణమైన కేకే ప్రసాద్ మెకానిక్‌ను శరభన్న మెకానిక్‌ను శ్రీనివాసులు వెల్డర్లను ప్రశంసా పత్రాలను అందజేశారు. డిపో మేనేజర్ గారితో పాటు డిపో సూపర్ ఇంటెండెంట్ పర్సనల్ పంపాపతి డిపో అసిస్టెంట్ మేనేజర్ జీవి నాగరాజు, నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ డిపో కార్యదర్శి ముస్తాక్ అహ్మద్ పాల్గొని మాట్లాడారు.

కల్లుబావిలో ఘనంగా ఏరువాక పౌర్ణమి

విశాలాంధ్ర - ఆదోని రూరల్: పట్టణంలోని కళ్ళబావి ఏరియాలో రైతు సంఘం జిల్లా నాయకులు లక్ష్మిరెడ్డి, సీపీఐ మండల కార్యదర్శి కల్లుబావిరాజు, రైతు సంఘం నియోజకవర్గ కార్యదర్శి ఎల్లప్ప ఆధ్వర్యంలో ఏరువాక పౌర్ణమి ఘనంగా నిర్వహించారు. రైతు నేస్తం ఎద్దులకు రంగులు చిత్రీకరించి ఏరువాక కార్యక్రమంలో పరుగు పందెం నిర్వహించారు. కార్యక్రమాన్ని వీక్షించేందుకు గ్రామంలో ఉన్న ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కల్లుబావి సిపిఐ శాఖ కార్యదర్శి నరసింహులు రైతు భీమన్న పాల్గొన్నారు.

చిన్న తరహా పరిశ్రమలు ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర-పత్తికొండ: పత్తికొండ నియోజకవర్గం లో చిన్న తరహా పరిశ్రమలు ఏర్పాటు చేయాలని తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి బత్తిన లోకనాథ్ విజ్ఞప్తి చేశారు. శనివారం విజయవాడలో పారిశ్రామిక మంత్రి టీజీ. భరత్, పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు ను కలిసి కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో పత్తికొండ నియోజకవర్గం ఏ మాత్రం అభివృద్ధి చెందింది లేదన్నారు. రాష్ట్రంలో నూతనంగా ఏర్పాటైన ఎన్డీఏ కూటమి ప్రభుత్వం నూతన పరిశ్రమలు ఏర్పాటు చేసి నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. జిల్లాలో అత్యంత వెనుకబడ్డ పత్తికొండ నియోజకవర్గంలో చిన్న తరహా పరిశ్రమలు ఏర్పాటు చేయాలని కోరగా సానుకూలంగా స్పందించడం జరిగిందని తెలిపారు.

రైలు కిందపడి గుర్తు తెలియని వ్యక్తి మృతి

విశాలాంధ్ర - ఆదోని రూరల్: ఆదోని రైల్వే స్టేషన్ దగ్గరలో డౌన్ లైన్ రైల్వే ట్రాక్ వద్ద గుర్తు తెలియని మగ వ్యక్తి(35) గుర్తుతెలియని ట్రైన్ కిందపడి ఆత్మహత్య చేసుకున్న సంఘటన శనివారం చోటు చేసుకుంది. ఆర్పి ఎస్ఐ గోపాల్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఆదోని రైల్వే స్టేషన్ దగ్గరలో కేయం నెంబర్ 494/38 డౌన్లైన్ ప్రైవేట్ ట్రాక్ వద్ద మృతదేహాన్ని గుర్తించినట్లు తెలియజేశారు. పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఏరియా హాస్పిటల్‌కి తరలించారు.మృతదేహాన్ని గుర్తు పట్టిన వారు ఆర్పీఎస్‌ను ఫోన్ నెంబర్:9849157634 సంప్రదించగలని రైల్వే పోలీసులు కోరుతున్నారు.

జాతీయ స్థాయి పోటీలకు నారాయణ విద్యార్థి ఎంపిక

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : ఒలింపిక్ డే రన్ 2024 సంధర్భంగా కర్నూలు స్టేడియం అసోసియేషన్ మైదానంలో నిర్వహించిన కరాటే పోటీలలో నారాయణ విద్యార్థి ఉత్తమ ప్రతిభ కనబరిచారని ప్రిన్సిపాల్ మహమ్మద్ అల్తాఫ్ తెలిపారు. పాఠశాల ఏజిఎం రమేష్ కుమార్ అదేశాల మేరకు కరాటే పోటీలలో బంగారు పతకం సాధించిన విద్యార్థికి శనివారం మాధవనగర్ లోని నారాయణ పాఠశాలలో అభినందన సభ నిర్వహించారు. అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ 40కెజీల అండర్- 14 విభాగంలో కరాటే పోటీలలో 7వ తరగతి చదువుతున్న విశ్వేష్ ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పతకం సాధించారని అన్నారు. ఇటీవల రాష్ట్రస్థాయి అసోసియేషన్ మీట్ నిర్వహించిన పోటీలలో ప్రతిభ కనబరిచి జూలై 21న జరిగే జాతీయ స్థాయి పోలీలకు ఏంపికైయారని తెలిపారు. కార్యక్రమంలో ఎడి వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించకపోతే కార్యాలయాన్ని ముట్టడిస్తాం

విశాలాంధ్ర - నంద్యాల : అంకిరెడ్డిపల్లి ఉపాధ్యాయుల సమస్య పరిష్కరించకపోతే కర్నూల్ జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయాన్ని ముట్టడిస్తామని ఎస్టియు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మౌలాలి, అజాం బేగ్‌లు హెచ్చరించారు. నంద్యాల జిల్లా ఎస్టియు కార్యాలయం నందు ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశం నందు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మౌలాలి, అజాం బేగ్ మాట్లాడుతూ కొలిమిగుండ్ల మండలం అంకిరెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 10వ తరగతి పరీక్షల కేంద్రం నందు 2022లో జరిగిన మాల్ ప్రాక్టీస్ కారణంగా ఉపాధ్యాయులను రిమాండ్ కు పంపి, సస్పెండ్ చేసి, డిపార్ట్మెంట్ ఎంక్వయిరీ రిపోర్ట్ ఆధారంగా తిరిగి వారిని విధులను తీసుకోవడం జరిగింది. 2024 మార్చిలో గౌరవ కోర్టు న్యాయ మూర్తి గారు వారు నిర్దోషులని ఇచ్చిన తీర్పు ఆధారంగా చేసుకుని వారి సస్పెన్షన్ కాలాన్ని రెగ్యులర్ చేస్తూ వారికి రావలసిన జీతభత్యాలు కొరకు నంద్యాల జిల్లా విద్యాశాఖ అధికారికి దరఖాస్తు చేసుకొనగా స్పందించిన నంద్యాల జిల్లా విద్యాశాఖ అధికారి వారికి అర్హత గల సెలవులను మంజూరు కొరకు ప్రతిపాదన సిద్ధం చేసి కర్నూలు జిల్లా వారికి పంపి 20 రోజులైనప్పటికీ, డిపార్ట్మెంటల్ ఎంక్వ యిరీ లేదంటూ, మీ ఫైల్ మావద్ద లేదు అంటూ వివిధ కారణాలతో ఉద్దేశ పూర్వకంగానే జాప్యం చేస్తూ వస్తు న్నారని, ఉద్యోగ సంఘాలు ఎన్ని సార్లు ప్రాతినిథ్యం చేసినప్పటికీ స్పందించడం లేదన్నారు. ఉపాధ్యాయులు చేయని తప్పుకు ఎన్నోశిక్షలు అనుభవించారనీ, కనుక ఇప్పటికైనా కర్నూలు జిల్లా విద్యాశాఖాధికారి స్పందించి అంకి రెడ్డిపల్లి ఉపాధ్యాయులు సమస్య పరిష్కారం చేయాలని, లేని పక్షంలో కర్నూలు జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయాన్ని ముట్టడిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ రాష్ట్ర సహాధ్యక్షులు చంద్రశేఖర్, సీనియర్ నాయకులు సుబ్బరాయుడు, జయప్రకాష్ నాగేంద్రకుమార్ పాల్గొన్నారు.

మంత్రి సవితను కలిసిన ఎంపీ

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితను కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు మర్యాద పూర్వకంగా కలిసారు. విజయవాడ సచివాలయంలోని మంత్రి ఛాంబర్ లో సవితను కలిసిన ఎంపీ అమెకు పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ నాగరాజు కర్నూలు జిల్లా అభివృద్ధికి సహాయ సహకారాలు అందించాలని మంత్రిని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కురువ నాయకులు రామకృష్ణ, మద్దిలేటి, అట్టేకలు జీవన్‌లతో పాటు కార్పొరేటర్ పరమేష్లు పాల్గొన్నారు.

అక్రమంగా తవ్వకాలు చేపడుతున్న హిటాచీలు సీజ్

విశాలాంధ్ర - జిల్లా పరిషత్ : కర్నూలు మండలంలోని దిన్నదేవరపాడు సర్వే నంబర్ 396/477లో అక్రమంగా రెండు హిటాచిలతో గత మూడు రోజుల నుండి తవ్వకాలు చేపడుతున్నట్లు సమాచారం అందడంతో తనిఖీలు నిర్వహించినట్లు గనుల శాఖ విజిలెన్స్ ఏడి బైరాగి నాయుడు తెలిపారు. అనంతరం పంచనామా డేట్ చేయడం జరిగిందని, ఈ తనిఖీలో రెండు హిటాచిలను ట్రైలర్ వాహనంలో సీజ్ చేసి తాలూకా పోలీస్ స్టేషన్‌కు తరలించడం జరిగిందని ఆయన వెల్లడించారు. ఈ తనిఖీలో గనుల శాఖ విజిలెన్స్ ఏడి బైరాగి నాయుడు టెక్నికల్ అసిస్టెంట్ దిలీప్ రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యా రంగ సమస్యలు పరిష్కారించాలి

విశాలాంధ్ర - ఆత్మకూరు రూరల్ : రాష్ట్రవ్యాప్త విద్యారంగా సమస్యల పరిష్కరించాలని ఏఐఎస్ఏ, పిడిఎస్యు వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఆత్మకూరు పట్టణంలోని గౌడ్ సెంటర్ వద్ద కేజీ రోడ్డు పై ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా పిడిఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు జునేద్ బాషా ఏ ఐ ఎస్ ఏ ఉమ్మడి జిల్లా కార్యదర్శి నాగార్జున మాట్లాడుతూ నీట్ పరిక్ష ఫలితాలలో జరిగిన అక్రమాలపై సుప్రీంకోర్టు జడ్జి తో విచారణ చేపట్టి అక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా గత వైసిపి ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా విద్యావ్యవస్థను పూర్తిగా నాశనం చేసిందని జీవో నెంబర్ 77 ను తీసుకువచ్చి పీజీ చదువుతున్న విద్యార్థులకు స్కాలర్షిప్ మరియు ఫీజు రీయింబర్స్మెంట్ రాకుండా చేసి పీజీ విద్యార్థులను ఉన్నత విద్యకు దూరం చేశారని జీవో నెంబర్ 77 రద్దు చేసి పీజీ చదువుతున్న విద్యార్థులు అందరికీ ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ కొనసాగించాలని, ప్రభుత్వ విద్యను నాశనం చేసే విధంగా ప్రభుత్వ పాఠశాల 3,4,5 తరగతుల విలీనానికి జీవో నంబర్ 117 తీసుకొచ్చి ప్రభుత్వ పాఠశాలలను మూసివేయడం వల్ల గ్రామీణ ప్రాంతాలలో ఉన్న విద్యార్థులకు మరియు గుడారాల తండాలలో నివసిస్తున్నటువంటి గిరిజనులకు ప్రభుత్వ విద్యను దూరం చేసే విధంగా విద్యార్థులకు మరియు ఉపాధ్యాయులు అనేక సమస్యలు సృష్టించారని గుర్తు చేశారు కావున 117 జీవోను రద్దు చేసి మూతబడిన పాఠశాలను తిరిగి ప్రారంభించాలని. అదేవిధంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పాఠ్య పుస్తకాలు ఇవ్వకపోవడం వల్ల చదువుకోవడానికి తీవ్ర ఇబ్బందులు పడ్డారని మధ్యాహ్న భోజనం పథకం రద్దుచేసి విద్యార్థుల కడుపులు మార్చారని ఆవేదన వ్యక్తంచేశారు. కావున సకాలంలో ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఉచితంగా పాఠ్య పుస్తకాలు పంపిణీ చేయాలని ఇంటర్మీడియట్ కళాశాలలో మధ్యానం భోజనం తిరిగి ప్రారంభించాలని కోరారు.. ఈ కార్యక్రమంలో శ్రీశైలం నియోజకవర్గం అధ్యక్షుడు వర్ధన్ మండల నాయకులు హేమంత్, మహీంద్రా, చిన్న విడియస్యూ నాయకులు రామాంజనేయులు, ఇర్ఫాన్, సాయి తదితరులు పాల్గొన్నారు.

ఏరువాక పౌర్ణమి వేడుకలు

విశాలాంధ్ర - గోనెగండ్ల: మండల కేంద్రంలో శనివారం ఏరువాక పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ భర్త అడ్వకేట్ పూజారి చంద్రశేఖర్ మాట్లాడుతూ విస్తారమైన వర్షాలతో నదులన్నీ నిండి పంట భూములు సిరుల పంటలు పండాలని రైతన్నల ఇంట పండుగ వాతావరణం వెల్లివిరవాలన ఆకాంక్షిస్తూ రైతులందరికీ ఏరువాక పౌర్ణమి పండగ అని తెలిపారు.అనంతరం పెద్ద కట్ట,ఉప్పరివీధి,చాకలివీధీ, గద్వాల వీధి,కుర్వవీధీ, వీధుల్లో ఎద్దుల పారువేట వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ వెంకటేశ్వర్లు,చంద్ర, గోపాల్, అక్బర్ తదితరులు పాల్గొన్నారు.